గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్

గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు రవీందర్‌నాయక్

సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు రవీందర్ నాయక్

ఆమనగల్లు, ఫిబ్రవరి 4: బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ అని గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు రవీందర్‌నాయక్ అన్నారు. సేవాలాల్ మహారాజ్ బోధనల వల్ల బంజారా జాతి పురోగమించడానికి ఎంతగానో ఉపయోగపడిందన్నారు. ఆదివారం ఆమనగల్లు పట్టణంలో గిరిజన సంఘాల నేతలు, నాయకులతో కలిసి సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల గురించి ముందస్తూ సమావేశాన్ని గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు రవీందర్ నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్‌తో పాటు గిరిజన సంఘాల నేతలు, నాయకులు మాట్లాడారు. సేవాలాల్ జయంతి వేడుకలు గిరిజన సంప్రదాయం ఉట్టిపడేలా నిర్వహించాలని వారు తీర్మానం చేశారు. సమావేశానికి మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, మాజీ ప్రజాప్రతినిధులు అంబర్‌సింగ్, మల్లేష్, ప్రశాంత్, గిరిజన సంఘాల నాయకులు పత్యానాయక్, దశరథ్‌నాయక్, శ్రీనూ నాయక్, శంకర్‌నాయక్, గెమ్లా నాయక్, తెనాలి, నరేశ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మండల కేంద్రంలో వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్‌నాయక్

కడ్తాల్, ఫిబ్రవరి 4: మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని షాద్‌నగర్ ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్‌నాయక్ అన్నారు. ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలోని టోల్‌ప్లాజ్ వద్ద ట్రాఫిక్ ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 25 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ ధరించని 10 మంది, డ్రైవింగ్ లైసెన్స్‌లు లేని 81 మంది, రాంగ్ సైడ్ డ్రైవింగ్ 5, మైనర్ డ్రైవింగ్ 3 ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలని తెలిపారు. అనంతరం వాహనదారులకు రోడ్డు నిబంధనలపై ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వరప్రసాద్, పోలీస్ సిబ్బంది పులేందర్, రామస్వామి, సంతోశ్, రవికాంత్, రవీందర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, శ్రీరామ్, నరేందర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

ఆమనగల్లు, ఫిబ్రవరి 4: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని షాద్‌నగర్ ట్రాఫిక్ ఎస్సై రవీందర్‌నాయక్ అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని జరిమానా విధిస్తామని వాహనదారులకు సూచించారు. ఆమనగల్లు పట్టణంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఆదివారం ట్రాఫిక్ సిబ్బందితో కలిసి వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై రవీందర్‌నాయక్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలి

తుర్కయాంజాల్, ఫిబ్రవరి 4: ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తరచుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ కరాడి శ్రీలత అన్నారు. ఆదివారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి సంఘీనగర్, ఉమర్‌ఖాన్‌గూడలో సీఎస్‌సీ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యం పై జాగ్రత్త వహించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకుడు అనిల్ పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ కోర్టు ఏర్పాటు చేయాలని వినతి

ఆమనగల్లు, ఫిబ్రవరి 4: ఆమనగల్లు పట్టణంలో షటిల్, బ్యాడ్మింటన్ కోర్టుకు స్థలం కేటాయించి కోర్టు ఏర్పాటు చేయాలని ఆదివారం ఆమనగల్లు బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆమనగల్లు బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆమనగల్లు బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణానాయక్, మల్లేశ్, గౌరవ అధ్యక్షుడు వెంకటేశ్, సలహాదారులు పర్వతాలు, పాపిశెట్టి అరవింద్, కోశాధికారి బాణావత్ రవి, ఉపాధ్యక్షుడు తిరుపతి, సభ్యులు శ్రీను, ప్రసాద్, యాదయ్య, దేవా, జంగయ్య, నరేందర్, పవన్‌కళ్యాణ్, వేణు, తదితరులు ఉన్నారు.

సమ్మెను విజయవంతం చేయాలి

మంచాల, ఫిబ్రవరి 4: కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ అన్నారు. ఆదివారం మంచాల మండలం వివిధ గ్రామాల్లో సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలంటూ కరపత్రాలను వారు విడుదల చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రథోత్సవాలు ప్రారంభం

చేవెళ్ల, ఫిబ్రవరి 4: లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో నేటి నుంచి రథోత్సవాలు ప్రారంభం కానున్నాయి. చేవెళ్ల మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం ధ్వజారోహణం, 6న అభిషేకం, అర్చన, పల్లకీసేవ, 7న అభిషేకం, అర్చన, అన్నదాన కార్యక్రమం, 8న అభిషేకం, అర్చన, పల్లకీసేవ, రాత్రి గరుడ వాహనం, 9న అభిషేకం, అర్చన రథోత్సవం, 16న రథసప్తమి, సప్తవాహన సేవలు కొనసాగుతాయని దేవాదాయ ధర్మాదాయ శాఖ మేనేజర్ నరేందర్, పూజారి శ్రీపాద్ తెలిపారు.

గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ఫిబ్రవరి4: నేటి పోటీ ప్రపంచంలో గ్రామీణ ప్రాంత క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ క్రీడాకారులను కోరారు. ఆదివారం చౌదరిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన క్రికెట్ క్రీడా పోటీలను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ప్రస్తుత అన్ని రకాల క్రీడల్లో గ్రామీణ ప్రాంత క్రీడాకారులదే ఉత్తమ ప్రతిభ చూపుతున్నారని, క్రికెట్‌తో పాటు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెట్స్ , బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్ వంటి క్రీడల్లో రాణించేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు యాదయ్య, వేణుగోపాల్, గిరిధర్, రాజు, సత్యనారాయణ, అన్వర్, ప్రవీణ్, చంద్రబాబు, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మాజీ సర్పంచ్ మౌనికను శాలువాలతో సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కార్యకర్తలకు అండగా ఉంటా

షాద్‌నగర్‌రూరల్, ఫిబ్రవరి 4: కార్యకర్తలకు ఎలప్పుడూ అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని హాజిపల్లి గ్రామంలో అదివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో శాయశక్తులా కృషి చేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. హాజిపల్లి గ్రామాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దిన మాజీ సర్పంచ్ మౌనికమచ్చేందర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

యాచారం, ఫిబ్రవరి4: కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఈనెల 16న చేపట్టే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా కార్యదర్శి బి. మధుసూదన్ రెడ్డి అన్నారు. మండలంలోని మంథన్‌గౌరెల్లి, కుర్మిద్ద గ్రామాల్లో బీజేపీ సర్కారు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఆదివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అరాచకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ నరేంద్రమోడీ అధికారంలోకి వస్తే నల్లధనం వెలికితీసి ప్రతి ఒక్కరి ఖాతాలో పదిహేను లక్షలు వేస్తానన్న మోదీ పది రూపాయలు వేయలేదన్నారు. బీజేపీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను తిప్పికొట్టడానికి ప్రజాబంద్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అంజయ్య, చందునాయక్, అరుణ, మహేందర్, రాములు పాల్గొన్నారు.

దేవుని ఎర్రవల్లి మాజీ సర్పంచ్ మాణిక్యరెడ్డిని సన్మానిస్తున్న రాములు

శంకర్‌పల్లి : సర్పంచ్ ను సన్మానిస్తున్న గ్రామస్తులు

సర్పంచ్‌ల సేవలు మరువలేనివి

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 4 : గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ లు చేసిన సేవలు మరువలేనివని బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ఎదిరె రాములు అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ సామ మాణిక్యరెడ్డి పదవీ విరమణ సన్మాన సభ కార్యక్రమాన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పాలక వర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లత, మాజీ వార్డు సభ్యులు మాధవి, మంజుల, పాండు, బాలమణి, రవీందర్, హరీశ్, రాములు, కో ఆప్షన్ సభ్యులు నర్సింహులు, లక్ష్మీకాంత్‌రెడ్డి, సువర్ణ, గ్రామ పెద్దలు సామ కృష్ణారెడ్డి, శ్రీశైలం, సత్యనారాయణ, రవీందర్, మండల పరిధిలోని మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

ప్రజల కోసం పనిచేస్తేనే గుర్తింపు

మొయినాబాద్ : ప్రజల కోసం పని చేసే ప్రజాప్రతినిధులకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కోంపల్లి అనంతరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్దమంగళారం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఐదు ఏండ్ల పాటు బాధ్యతలు నిర్వహించి పదవీ విరమణ పొందిన కోట్ల నరోత్తంరెడ్డిని ఆదివారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి, పెంటారెడ్డి, సత్తిరెడ్డి, సురేందర్‌రెడ్డి, రాజీరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, దోమ కృష్ణగౌడ్, సుధాకర్‌రెడ్డి, రాజుగౌడ్, మల్లారెడ్డి, నరేందర్‌యాదవ్, తిరుపతిరెడ్డి, నవీన్‌గౌడ్, మహిపాల్, కృష్ణారెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

గ్రామస్తులకు రుణపడి ఉంటా

శంకర్‌పల్లి : ఐదేండ్లు గ్రామాభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని గోపులారం సర్పంచ్ పొడువు శ్రీనివాస్, సంకేపల్లి సర్పంచ్ ఇందిరా లక్ష్మణ్ తెలిపారు. ఆదివారం సర్పంచుల కాలం ముగియడంతో గ్రామస్తులు పంచాయతీ సభ్యులు, సర్పంచ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవిలో లేకున్నా గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

హిందూ పండుగలపై ప్రచారం

షాద్‌నగర్, ఫిబ్రవరి 4 : హిందూ సంప్రదాయాలు, ఆధ్యాత్మికం, దేవాలయాల ప్రాముఖ్యతలు, హిందూ పర్వదినాల వంటి అంశాలపై నేటితరం యువతీ, యువకులు సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని శ్రీ ఆచార్య ప్రబోధానంద సేవాసమితి, జ్ఞానవేదిక సమితి సభ్యులు కోరారు. ఆదివారం కొందుర్గు మండలం వెంకిర్యాల గ్రామంలో హిందుత్వం, హిందూ సంప్రదాయాలు, గ్రంథాలు, హిందూ పండుగలపై ఇంటింటికీ ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి సభ్యులు నాగ్యానాయక్, శ్రీనివాసులు, తిరుపతయ్య, కృష్ణయ్య, సావిత్రమ్మ, కౌసల్య, అమ్ములు, నీలిమ, గ్రామస్తులు పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

పెద్దఅంబర్‌పేట, ఫిబ్రవరి 4: ప్రతి ఒక్కరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చెవుల స్వప్న అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ 13వ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటుచేసిన రేషన్ దుకాణాన్ని కౌన్సిలర్లు మద్ది శ్రీధర్‌రెడ్డి, దేవిడి గీతారెడ్డితో కలిసి ప్రారంభించారు. కాలనీవాసులకు రేషన్ సరుకులు సమీపంలో అందజేయాలనే ఉద్దేశంతో దుకాణాన్ని ప్రారంభించినట్టు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు విజయ్‌శేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మాధవరెడ్డి, పాశం జైహింద్, కే నరేందర్, డీలర్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లిలో బెంచీల ఏర్పాటు

యాచారం, ఫిబ్రవరి4: మండలంలోని మేడిపల్లి గ్రామంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఆదివారం బెంచీలను క్రీడాకారులు ఏర్పాటు చేశారు. గ్రామంలో ఇటీవల నిర్వహించిన సంక్రాంతి క్రీడల్లో భాగంగా పోటీలో రన్నరప్‌గా నిలిచి స్పార్టన్స్ జట్టు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాచ్చ భాష సహకారంతో బెంచీలను బస్టాండ్‌ల వద్ద ఏర్పాటు చేశారు. క్రీడాకారులకు అన్ని విధాలుగా తన సహాయ సహకారాలను అందించనున్నట్లు భాష తెలిపారు. కార్యక్రమంలో రమేశ్, సురేశ్, శ్రీశైలం, టీం సభ్యులు ఉన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

కడ్తాల్, ఫిబ్రవరి 4: శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని కడ్తాల్ నూతన ఎస్ఐ వరప్రసాద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐను వివిధ పార్టీలు, కుల, యువజన సంఘాలకు చెందిన నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రెడ్యానాయక్, రవీందర్‌రెడ్డి, డాక్టర్ రమేశ్, శంకర్, లక్ష్మణ్, కుమార్, ప్రేమ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

కడ్తాల్, ఫిబ్రవరి 4: నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని అయ్యప్ప ఆలయ అభివృద్ధికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ తరపున చైర్మన్ వెంకటేశ్, ఆదివారం సుమారు రూ.5 లక్షల విలువ గల స్టీల్‌ను అందజేసి మాట్లాడారు. ఆలయ నిర్మాణానికి స్టీల్ అందజేసిన వెంకటేశ్‌కు ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

విహార యాత్రలు విద్యార్థులకు మేలు

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 4: విజ్ఞానంతో కూడిన విహార యాత్రలు విద్యార్థులకు ఎంతో మేలు చేస్తాయని కొండకల్ తండా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ అన్నారు. ఆదివారం విద్యార్థులను నగరంలోని పలు ప్రదేశాలకు విహార యాత్రలకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, హుస్సేన్‌సాగర్, గౌతమబుద్ధుడి విగ్రహం లాంటి చారిత్రాత్మక ప్రదేశాలను విద్యార్థులకు చూపించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో అశోక్, బాలమణి, కమలమ్మ, ఈశ్వర్, మహేందర్, శ్రీకాంత్, అశ్విని పాల్గొన్నారు.

మద్యం తాగి వ్యక్తి మృతి

షాబాద్, ఫిబ్రవరి 4: మద్యం సేవించిన ఓ వ్యక్తి అపస్మారక స్థితిలోకి వెళ్లి మృతిచెందిన ఘటన షాబాద్ మండలంలోని బోడంపహాడ్ గ్రామంలో జరిగింది. షాబాద్ ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బోడంపహాడ్ గ్రామానికి చెందిన ఉప్పరి బాలకిష్టయ్య(53) గ్రామ పంచాయతీలో వర్కర్‌గా పనిచేసేవాడు. ఇతడికి 26ఏండ్ల క్రితం వెంకటమ్మతో వివాహం జరిగింది. వీరికి ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. ఈ నెల 3న ఉదయం 10గంటలకు బ్యాంకు పని నిమిత్తం అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో కలిసి బాలకిష్టయ్య సర్దార్‌నగర్‌కు వెళ్లాడు. అక్కడ బ్యాంకు పని ముగిసిన తర్వాత అతిగా మద్యం సేవించి మధ్యాహ్నం 3గంటలకు ఇంటికి వచ్చి పడుకున్నాడు. పడుకున్న చోటనే అపస్మారక స్థితిలోకి వెళ్లగా.. ఇది గమనించిన అతడి కుమారుడు శివ సాయంత్రం 6గంటల సమయంలో దవాఖానకు తీసుకువెళ్లాడు. అక్కడ డాక్టర్లు పరిశీలించి బాలకిష్టయ్య మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య వెంకటమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ ఆత్మహత్య

షాబాద్, ఫిబ్రవరి 4: అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన షాబాద్ మండలంలోని నాందార్‌ఖాన్‌పేట్ గ్రామంలో జరిగింది. షాబాద్ ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...మండలంలోని నాందార్‌ఖాన్‌పేట్ గ్రామానికి చెందిన బర్ల నీలమ్మ(40)కి ఇంట్లో తరుచుగా కుటుంబ కలహాలు ఉండేవి. గ్రామ పెద్దల సమక్షంలో మాట్లాడుకుని రాజీ అయ్యారు. అయినా మళ్లీ గొడవలు జరుగుతూనే ఉండేవి. దీంతో నీలమ్మ శనివారం ఇంట్లో వంట గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని అనుమానాస్పదంగా మృతిచెందింది. మృతురాలు ఇంతకు ముందు కూడా మూడు, నాలుగు సార్లు ఆత్మహత్యాయత్నం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతురాలికి ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. నీలమ్మ మృతిపై అనుమానం ఉందని మృతురాలి సోదరి బేగరి శోభ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అపూర్వం ఆత్మీయ సమ్మేళనం

ఇబ్రహీంపట్నం : ప్రభుత్వ పాఠశాలలో జరిగిన సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

షాబాద్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

షాబాద్, ఫిబ్రవరి 4: షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994-95 పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఆదివారం మండల పరిధిలోని నాందార్‌ఖాన్‌పేట్ గ్రామంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు అప్పట్లో పాఠాలు బోధించిన గురువులు మధుసూదన్ రెడ్డి, పద్మావతి, సుల్తానాబేగం, రంగారెడ్డిలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాణిక్యరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, విద్యాసాగర్, సత్యం, మోహన్‌రావు, యాదగిరి, కృష్ణ, రాజేందర్‌రెడ్డి, విఠల్, సుజాత, కవిత, సువర్ణ పాల్గొన్నారు.

మంచాల : మంచాల మండల పరిధిలోని జాపాల ఉన్నత పాఠశాలలో గత 2011-12విద్యాసంవత్సరంలో పదోతరగతి పూర్తిచేసుకున్న విద్యార్థులు 12ఏళ్ల తర్వాత పూర్వ సమ్మేళనం జరుపుకొన్నారు.

ఇబ్రహీంపట్నం : మంచాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి పూర్తిచేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం 34సంవత్సరాల తర్వాత పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను తోటి విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

మంచాల మండల పరిధిలోని జాపాల ఉన్నత పాఠశాలలో..

ఆకట్టుకున్న వైజ్ఞానికి ప్రదర్శన

మొయినాబాద్, ఫిబ్రవరి 4 : మండల పరిధిలోని ఎన్కేపల్లి రెవెన్యూలో ఉన్న శ్రీ స్వామినారాయణ అంతర్జాతీయ గురుకుల పాఠశాలలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఆదివారం నిర్వహించారు. వైజ్ఞానిక ప్రదర్శనలో మండలంలోని శివసాయి పాఠశాల, ఏఎన్‌టీఆర్ మాడల్ పాఠశాల వివేకావర్ధిని పాఠశాలలకు చెందిన విద్యార్థులు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్నారు. దీనిలో భాగంగా సాంఘిక, భౌతిక, జీవ, రసాయన, హిందీ, ఇంగ్లిష్, తెలుగు భాషలకు సంబంధించి పలు అంశాలకు సంబంధించిన ప్రాజెక్టులు విద్యార్థులు చేశారు. విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ప్రదర్శనలను తిలకించిన కృష్ణచరణ దాస్ స్వామీజీ, సుఖవల్లభ్ స్వామీజీ, సరళదాస్ స్వామీజీ, స్వామినారాయణ అంతర్జాతీయ పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సతీశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఆర్‌కె ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

ఆలయాల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

షాద్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 4: షాద్‌నగర్ మున్సిపాలిటీలోని ఆర్టీసీ కాలనీ హనుమాన్, శివాలయం, జగన్నాథ్‌స్వామి ఆలయాల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా బీజీరెడ్డి, అధ్యక్షుడిగా మల్చలం మురళీ, ప్రధాన కార్యదర్శిగా జయప్రకాస్‌గౌడ్, కోశాధికారి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్, పరమేశ్వర్, ఆదర్శ్‌గౌడ్, కార్యదర్శులుగా శ్రీనివాస్, బాల బ్రహ్మచారి, సంయుక్త కార్యదర్శులుగా రామరాజు, సాయిరాం, ప్రచార కార్యదర్శిగా చంద్రశేఖర్, సలహాదారులుగా సాయికృష్ణ, గంగిరెడ్డి, నారాయణ, విష్ణుమూర్తి, మల్లేశ్, రమేశ్, చెన్నయ్య, శరణప్ప, కె.ఎన్ నాథ్, సభ్యులు, మురళి, నరేశ్, ఉదయ్‌కుమార్, విజయ్‌కుమార్, రఘు, సుధాకర్‌రెడ్డి, సాయికుమార్, పరమేశ్వర్, సురేశ్‌గౌడ్, శివ, విఠల్, కార్తీక్, వెంకటేశ్, భాస్కర్, సుశీల్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు భిక్షపతి, నాయకులు సుధీర్, జగదీశ్, ఆర్. మల్లేశ్, మల్లేశ్, సత్యనారాయణ, శేఖర్, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.